REGD. NO. A. 18 · విడిప్రతి 0-20 న. పై. · శుక్రవారం 25-1-63

# జమీన్ రైతు

సంస్థాపకులు : నెల్లూరు వెంకట్రామానాయుడు

సంపుటి 35 ] · సంపాదకుడు : నెల్లూరు శ్రీరామమూర్తి · [ సంచిక 4



రక్షణ నిధికి తన గ్రామం తరఫున పెద్దమొత్తాన్ని బ్యాంకిలో జమకట్టి, ఆ రసీదును ప్రధానికి చూపుతున్న ఒక గ్రామస్తుడు.

# లాభమా? లొంగుబాటా?

## కొలంబో తటస్థరాజ్యాల ప్రతిపాదనలపై ప్రభుత్వము-ప్రతిపక్షాల విభిన్నవైఖరులు

చైనా దురాక్రమణ దేశంలోని ప్రజలను పార్టీలను అపూర్వంగా ఏకం చేయగా; కొలంబో తటస్థరాజ్యాల ప్రతిపాదనలు ఆ ఐక్యతను భగ్నం చేస్తున్నవా అనిపిస్తున్నది. చైనా దురాక్రమణ ప్రతిఘటనకు ముక్తకంఠంతో ప్రభుత్వం వెనుక నిలచిన పార్లమెంటు, కొలంబో ప్రతిపాదనల విషయంలో విడివడిపోతున్నది. నవంబరు 20 తేది పార్లమెంటులో ప్రదర్శితమైన ఐక్యత, జనవరి 20 న కనబడలేదు.

కొలంబో రాజ్యాల ప్రతిపాదనలు గత ఆదివారం ప్రకటించబడినవి. ఆ ప్రతిపాదనలు, వాటికి సంబంధించి సింహళ-ఈజిప్టు-ఘనా ప్రతినిధులు చేసిన వివరణలతోసహా ప్రధాని శ్రీ నెహ్రూ చే 24 తేది పార్లమెంటులో చర్చకు ప్రతిపాదించబడినవి. పార్లమెంటు వీటినిగూర్చి చర్చిస్తుందేగాని, వాటి మీద ఒక నిర్ణయం చేయదు. భారతప్రభుత్వం మాత్రం వాటిని పూర్తిగా అమోదిస్తున్నట్లు శ్రీ నెహ్రూ ప్రకటించారు. చైనా సూత్రప్రాయంగా

—6 వ 7-వ పేజీలో

> మాటలతోగాక
> చేతలతో
> మీ దేశభక్తిని
> నిరూపించండి



నేఫాలో ఒకనదిని తాడు ఆధారంతో దాటుతున్న మన సైనికులు

# నెల్లూరు రైతాంగంపట్ల సస్యలక్ష్మి చిన్నచూపు

ఈ సంవత్సరం నెల్లూరు మండలముఖ్యంగా నెల్లూరు, కోవూరు తెల్లాల రైతాంగం పట్ల సస్యలక్ష్మి చిన్నచూపు చూచింది. గత సంవత్సరం పంటలో ఈ సంవత్సరం సరాసరి సగం పంట గూడా వుండదనిపిస్తున్నది.

జిల్లాలో ముదురు అదనులో వేసిన మొలకలకు మొదట బాగుండినది. కాని వెన్నుతీసి పంటవచ్చేవరకు పూర్తిగా తేలిపోయింది. ఎకరాకు రెండుపుట్లు కాగలదనుకొన్నది పుట్టెడుగూడా కావడంలేదు. ఇక మాగాణి భూములలో ఎంత అధ్వాన్నంగా వుండగలదో వూహించండి.

లేత అదనులో వేసినది అక్టోబరులో ఆరవైరోజుల పాటు విడువలలేకుండ కుమ్మరించబడిన వర్షాలవల్ల కొంత; నవంబరు 29 తేది తుపానుకు మరికొంత; కొరవ నరవ తెగుళ్లవల్ల నాశనమైంది పోను, మిగిలిన నాలుగువంతుల మాత్రం గట్టిగా పండినదిగాని, అది లెక్కలోకి తీసుకో దగినదిగాదు.

ఈ సంవత్సరం తెగుళ్లు విపరీతంగా వ్యాపించాయి. ఇది ఒక్క జిల్లాలోనేగాదు, తత మొదలు తాళ్లూరువరకు ఇదే పరిస్థితి. తెగుళ్ల నివారణకు ఎన్నిలక్షల గాలన్ల ఎండ్రిన్ ఖర్చయివుంటుందో; ఎన్నిటన్నుల గమాక్సిన్ వ్యయమైవుంటుందో చెప్పలేము.

> **పంటనష్టం : వార్తలు పంపండి**
>
> పంటనష్టంగురించిన వివరాలతో ప్రతి గ్రామంనుండి వార్తలు పంపండి. అందువలన దేశం మొత్తం నెల్లూరు రైతాంగం కష్టనష్టాలు ప్రభుత్వానికిగూడా తెలియగలవు. పంటనష్టాన్నిగూర్చిన ప్రతి వార్త ప్రకటించగలం. —సం. జ. రై.

నెల్లూరుజిల్లా వ్యవసాయశాఖ ఆధ్వర్యాన వున్న స్ప్రేయర్లు డస్టర్లు, ఇరుగుజిల్లాలనుండి 200 తెప్పించబడినవి. ఇదిగాక రైతులవద్ద

—12-వ పేజీలో

# చుక్కలమేడలు, బక్క గుడిసెలు: విద్యావిధానంలో మరలామార్పు: కోయంబత్తూరునేట్లు

(మా హైదరాబాదు విలేకరి)

నగరంలో జనాభారాశి తీర్చేందుకు హౌసింగ్‌బోర్డు వారు విశ్వప్రయత్నాలు చేయ సంకల్పించారు. నగరమధ్యంలో గృహనిర్మాణాల కనువైన, అలనాపాలనా లేని ఖాళీస్థలాలు, నిరుపయోగంగా పడివున్న గోశీడొడ్లు అనేకంవున్నా నగర సర్వేపూర్తి అయ్యేవరకు వాటిజోలికి వెళ్ల కూడదనుకున్నారు గానీ ఇప్పుడు ఊరి వెలుపలగావున్న ఖాళీస్థలాలవని చూస్తున్నారు. కొత్తకొత్త కాలనీలను ఊరిబయట నిర్మించేందుకు పథకాలు తయారు చేస్తున్నారు. అవన్నీ పూర్తి చేసుకొని ఊళ్లోకి వచ్చేలోగా ఇప్పుడున్నగందారు,


నోరుగల నాయకులు ఎక్కడికక్కడ సందులు పగిందుకుని, ఖాళీస్థలాల ఆక్రమణలు, విక్రయాల విక్రయాలుగూడ పూర్తి చేసుకోవచ్చు. బాతీయగుడిసెల సంఘాలు రెండు ఏర్పడి, ఖాళీస్థలాలలో, ఎక్కడికక్కడ, రాత్రికి రాత్రికే జండాలు పాతేస్తున్నారు. ఇరైలను కట్టివేసుకోవడంతో ప్రారంభించి, ఖాళీగాపడివున్న గోశీడొడ్లలో పాకలు, తక్కా యిళ్లు నిర్మాణందాకా నడచిపోతున్నది. ఈ ఖాళీస్థలాల పేదజనులవల్లో పడిపోయి, స్థలప్రాధాన్యతా మొహాగల ఆంధ్రజిల్లాంవారు డబ్బు సంచులనుకూడా (సంపత్తి దానవుల్యమైన చే

—12-వ పేజీలో

> **మంత్రుల శాఖల పునర్విభజన**
>
> నల్లేరు శ్రీ పట్టాభిరాజుగారు నిర్వహిస్తుండిన పశు, మత్స్యశాఖలు వ్యవసాయమంత్రి శ్రీ వి. బలరామ రెడ్డిగారికి-
>
> ముఖ్యమంత్రి క్రిందవుండిన సాంఘిక సంక్షేమశాఖ ప్రొహిబిషను ఎక్సైజుశాఖామాత్యులు శ్రీ యం. ఆర్. అప్పారావుగారికి ఇవ్వబడినవి.
>
> ఇవ్వకుండ వదలుకున్నదిగాక ముఖ్యమంత్రి ఆధ్వర్యంలో మొత్తం విడుకొలబున్నవి.

A German Designed Power

for your Farm



EICHER DIESEL TRACTOR

For Particulars – Contact :

SRI LALITA AGENCIES

Trunk Road * Nellore

(Telephone : 246)

